క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్ పనులు జరిగే ప్రాంతాలైన మిర్యాలగూడ రోడ్డు, ప్రకాశం బజార్, మాన్యంచెల్క ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్ యాదవ సంఘ భవనంలో అధర్వ ఫౌండేషన్, వికాస తరంగిణి వారి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని తిరుమల హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గైనకాలజిస్టు, నరాలకు సంబంధించిన వైద్య బృందం పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అధర్వ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుత్తికొండ హేమ సువర్ణ, హేమ చందర్, డాక్టర్ జయప్రకాశ్ నారాయణ, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షుడు భీమనపల్లి శ్రీకాంత్, శివ, భారతి, వీరేష్, మురళి, సాయి, నిఖిల్, మహేష్, భరద్వాజ్, వంశీ, వార్డు కౌన్సిలర్ సాయి శేఖర్ పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చ

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని కేంద్రియ విద్యాలయంలో పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లాలోని 10 పాఠశాలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి వీడియోలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు, ఫ్యాకల్టీ ఏ.రవికుమార్, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పత్రం అందజేత

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన బత్తుల రాజు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. ఆయన అత్యవసర వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.3 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని గురువారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీరేశం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడాపోటీలు

నకిరేకల్ : పట్టణంలోని మినీ స్టేడియంలో నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు(కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్)నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిల్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

పాఠశాలకు వితరణ

చండూరు : మండలంలోని శిర్దేపల్లి మండల పరిషత్ పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన దామెర అజయ్ 32 ఇంచుల టీవీ, దామెర హిమ వంశీ ఐఏఎస్ జారుడు బండ, రంగుల రాట్నం, దివీస్ సంస్థ బహూకరించిన వాటర్ ఫిల్టర్, బాటిళ్లను ఎంఈఓ వి.సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో దామెర వీరయ్య, దామెర అంజయ్య, డాక్టర్ దామెర యాదయ్య, హెచ్‌ఎం రాంబాబు, ఉపాధ్యాయులు సైదులు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థులకు గురుకుల ఎంట్రెన్స్ పరీక్ష స్టడీ మెటీరియల్‌ను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ గురువారం అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు వసంతకుమారి, ఎల్లాచారి, లవకుమార్ ఉన్నారు.

విద్యుత్ ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు

నల్లగొండ టౌన్: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను తక్షణమే విలీనం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద గురువారం విద్యుత్ ఆర్టిజన్స్ ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మురళి, పి.శేఖర్, కేఎస్ రెడ్డి, చలం పాండురంగారావు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

నార్కట్‌పల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులను కలసి ఓట్లు అభ్యర్థించి మాట్లాడారు. ఆయన వెంట సాగర్, మురళి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సత్కారం

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు జటావత్ కృష్ణుడు, నామ నిఖిత రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను గురువారం నకిరేకల్ ఎంఈఓ మేకల నాగయ్య సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్, శ్యాం, రవి ఉన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

రామగిరి(నల్లగొండ): భారత దేశానికి స్వాతంత్ర్యం అనేక పోరాటాల ద్వారానే వచ్చిందని ఆర్యప్రతినిధి సభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి హరికిషన్ వేదాలంకార్, జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్ కుమార్ అన్నారు. నల్లగొండలో గురువారం జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతితోపాటు పరాక్రమ దివస్, జనగణమన ఉత్సవ సమితి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ హింద్ ఫౌజ్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేతాజీని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం నేతాజీ జీవిత చరిత్రపై జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, రిటైర్డు ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, బోయపల్లి కృష్ణారెడ్డి, బండారు ప్రసాద్, కొలనుపాక రవికుమార్, దోసపాటి శ్రీనివాస్, పోలోజు నాగేంద్రాచారి, పోలా జనార్దన్, శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి యువజన సంఘం గౌరవాధ్యక్షుడు గుండెబోయిన సైదులుయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శిరబోయిన కృష్ణ, గుండెబోయిన శ్రీనివాస్, కొత్తపల్లి నర్సింహ, కొల్లోజు శ్రీకాంత్, కొత్తపల్లి నవీన్, కొత్తూరు రాము, సాగర్ల మహేష్, ఎడ్ల శ్రీశైలం పాల్గొన్నారు.


రామగిరి(నల్లగొండ): నేతాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


చిట్యాల : నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

బీజేపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

చండూరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని బీజేపీ చండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు, సామ వెంకట్‌రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, శ్రీధర్, సోమ శంకర్, భూత రాజు స్వామి, శేఖర్, కారింగు విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల ఆవాస గ్రామం రాయపురంలో యువకులు గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కూడలి వద్ద ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్ తదితరులు పాల్గొన్నారు.


చండూరులో..


కేతేపల్లి : రాయపురంలో..

హత్యలతో అట్టుడుకుతున్న ఉప్పలంచ

- 35 సంవత్సరాల్లో నాలుగు రాజకీయ, ప్రతీకార హత్యలు
- భయాందోళనలో గ్రామస్తులు

శాలిగౌరారం: మండలంలో మారుమూలన ఉన్న ఉప్పలంచ గ్రామం రాజకీయ, ప్రతీకార హత్యలతో రికార్డుల్లోకి ఎక్కింది. 35 సంవత్సరాల కాలంలో గ్రామంలో నాలుగు రాజకీయ, ప్రతీకార హత్యలు జరిగాయి. ప్రస్తుతం 630 మంది ఓటర్లు, 8 వార్డులు కలిగిన చిన్న గ్రామ పంచాయతీ అయినప్పటికీ హత్యల్లో మాత్రం పెద్దపేరు నమోదు చేసుకుంది.

1990లో రెండు వరుస హత్యలు..

ఉప్పలంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంగపాక నర్సయ్యను రాజకీయ, సామాజిక ఆధిపత్య పోరులో 1990 జూలైలో అదే గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు గ్రామంలోనే హత్య చేశారు. ఈ హత్యలో నాటి గ్రామ సర్పంచ్ పాలిశెట్టి లూర్దయ్య(సీపీఎం) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. నర్సయ్య హత్య కేసులో లూర్దయ్య జైలుకెళ్లి కండీషన్ బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఈ క్రమంలో 1990 అక్టోబరు 19న నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో లూర్దయ్య సంతకం పెట్టి బయటకు రాగానే ఉప్పలంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటూ మరికొంత మంది కలిసి నకిరేకల్‌లోని మూసీరోడ్డులో వెంటబడి హత్య చేశారు. దీంతో సీపీఎంకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఉప్పలంచ గ్రామానికి చేరుకుని లూర్దయ్య హత్యకు ప్రతీకారంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది పూరిళ్లు, పశువుల కొట్టాలు, గడ్డివాములు దహనం చేశారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం బాధితులందరికీ కాలనీ ఏర్పాటుచేసి పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చింది.

2000 సంవత్సరంలో మూడో హత్య..

గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గార్లపాటి అనంతరెడ్డిని ఇంట్లో ఉండగా 2000 సంవత్సరం అక్టోబర్ నెలలో అదే గ్రామానికి చెందిన బండారు మల్లయ్య, రుద్రారం మల్లేష్, రుద్రారం యాదయ్యలతో పాటూ మోత్కూరు మండలం డి.రేపాకకు చెందిన మరో ఇద్దరు, వెల్దేవికి చెందిన ఓ వ్యక్తి, గుంటూరుకు చెందిన ఓ వ్యక్తి కలిసి నాటు బాంబులు వేసి చంపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో తప్పించుకునేందుకు పరుగుపెట్టిన అనంతరెడ్డిని గ్రామంలోనే వెంటాడి హత్య చేశారు.

ఏ క్షణం ఏం జరుగుతుందోనని..

ప్రస్తుతం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారు మల్లయ్యను అదే గ్రామానికి చెందిన రుద్రారం యాదయ్య, రుద్రారం మల్లేష్, రుద్రారం చినయాదయ్యలతో పాటు గుర్తుతెలియని మరికొంత మంది కలిసి హత్య చేశారు. బండారు మల్లయ్య హత్యతో గ్రామంలో 35 ఏళ్ల కాలంలో నాలుగు రాజకీయ, ప్రతీకార హత్యలు జరిగాయి. ఉప్పలంచ గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ముగిసిన మల్లయ్య అంత్యక్రియలు

శాలిగౌరారం: ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన ఉప్పలంచ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు మల్ల య్య(53) అంత్యక్రియలు గురువారం రాత్రి ముగిశాయి. మల్లయ్య మృతదేహాన్ని తుంగతుర్తి, నకిరేకల్ ఎమ్మెల్యేలు మందులు సామేల్, వేముల వీరేశం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న ఎమ్మెల్యేలు వీరేశం, సామేల్

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

శాలిగౌరారం: ఉపాధిహామీ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఉపాధిహామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు రూ. 5.85 కోట్ల వ్యయంతో జరిగిన పనులపై ఓపెన్‌ఫోరం జరిగింది. ఆయా పనులపై సామాజిక తనిఖీ బృందాలు నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఓపెన్‌ఫోరంలో గుర్తించిన విషయాలను అడిషనల్ డీఆర్‌డీఓ వివరించారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఊట్కూరు, తక్కెళ్ళపహాడ్ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అదే విధంగా మండలంలోని ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.10 వేలు ఫెనాల్టీ విధించామన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి చకిలం వేణుగోపాలరావు, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి గౌతమి, ఎస్ఆర్‌పీ రాఘవులు, స్టేట్ టీం మేనేజర్ నరేందర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఏపీఓ జంగమ్మ, క్లస్టర్ ఇంజనీర్ వెంకటాచారి, డీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.


సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులు

పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

నల్లగొండ టూటౌన్: నీలగిరి పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని డీఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి బీటీఎస్ వరకు రూ.18 కోట్లతో 1400 మీటర్ల రోడ్డు వెడల్పు పనులను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి మంత్రి కోమటిరెడ్డి సహకారంతో ఏడాదిలో జరిగిందన్నారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. అమృత్-2.0 కింద మున్సిపాలిటీలో రూ. 212 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.56 కోట్లతో పట్టణంలో 9 నీటి ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

తిప్పర్తి : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ తిప్పర్తి మండల కేంద్రంలో గురువారం ఏపూరి సోమన్న కళా బృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పులు-వేయి గొంతులు సన్నాహక మహాసభ ఈ నెల 31న నల్లగొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్ము గిరిమాదిగ, కందుల లక్ష్మయ్య, పల్లె ఎలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉదరి నవీన్, సురేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయండి

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు ఆలయానికి వార్షిక బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ శివరాంరెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి మొదటి వారంలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాన్ని గురువారం డీఎస్పీ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్వామివారి కల్యాణం రోజు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆలయ ఈఓ నవీన్‌కుమార్, సీఐ నాగరాజు తదితరులు ఉన్నారు.


అధికారులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: ఐఎన్‌టీయూసీ 3194 అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భైరబోయిన భిక్షం, కార్యదర్శి విశ్వనాథుల నర్సింహాచారి, తిరుమల మధు, భారతి, వెంకట్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో..

తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నల్లగొండ డివిజన్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను డివిజన్ జాయింట్ కమిషనర్ రాజకృష్ణ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగేందర్, యాదగిరి, లింగస్వామి, సైదులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలి


రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

తిప్పర్తి : కుక్క కాటు, పాము కాటుకు గురైన వారికి వెంటనే వైద్యం అందించాలని, మందులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మమత ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ


చిన్నారులతో మాట్లాడుతున్న అనితారామచంద్రన్

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, చిన్నారుల వివరాలు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్రంలోని సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్, అంగన్‌వాడీ టీచర్ అపర్ణ పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

నల్లగొండ: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రాంతీయ రవాణ శాఖ అధికారి ఎస్.వాణి ఆధ్వర్యంలో గురువారం మౌంట్ లిట్రా జీ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవీఐ లావణ్య, స్వప్న, సోని పాల్గొన్నారు.

విద్యార్థులకు కబడ్డీ కిట్

కనగల్: జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు గురువారం కనగల్ గ్రామ మాజీ సర్పంచ్ వేముల పుష్పలతనరహరి కబడ్డీ కిట్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్య, ఏటీపీ సంధ్యారాణి, పీఈటీ నాగేంద్ర పాల్గొన్నారు.

రైతు భరోసా దరఖాస్తుల నిరాకరణ

చిట్యాల : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల గ్రామ, వార్డుసభల్లో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు రైతు భరోసా దరఖాస్తులను మాత్రం తిరస్కరిస్తున్నారు. చిట్యాల మండలంలో అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు. మరో వైపు జనవరి-2025 వరకు రిజిస్ట్రేషన్ అయిన వారు రైతు భరోసా పథకానికి అర్హులని జిల్లా వ్యవసాయ అకాధికారి శ్రావణ్‌కుమార్ ఇటీవల ప్రకటించారు. ఇప్పుడు ఆయన చిట్యాల మండల ప్రత్యేకాధికారిగా ఉన్న చోటే రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించకపోవడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

దరఖాస్తులు తీసుకోవాలి..

ఈ వ్యవహారంపై జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. గ్రామ, వార్డు సభల్లో రైతు భరోసా దరఖాస్తులు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా సైట్ ఓపెన్ చేశామని.. ఏఓ సైట్ లాగిన్ అవకాశం కల్పించామని తెలిపారు. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోని వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం

నకిరేకల్ : అర్హులందరికీ దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 10,12,13,14,15,20 వార్డుల్లో గురువారం జరిగిన ప్రజాపాలన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో మొదటగా ఇళ్లు లేని వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు యాసారపు లక్ష్మీ వెంకన్న, చౌగోని రాములమ్మ సైదులు, చౌగోని అఖిల లక్ష్మీనారాయణ, గాజుల సుకన్య, కందాల భిక్షంరెడ్డి, పోతులు సునీత రవీందర్, బానోతు వెంకన్న, గద్దంస్వామి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం అయిటిపాములలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా మల్లారం, పరడ, ముత్యాలమ్మగూడెం ,పామనగుండ్ల, చెర్వుఅన్నారం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ముసాయిదా జాబితాను చదివి ప్రజలకు వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంఏఓ గిరిప్రసాద్, ఎంఈఓ అంబటి అంజయ్య, డీటీ సుకన్య, ఎంపీఓ చలపతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలో..

నల్లగొండ టూటౌన్ : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు మారగోని నవీన్‌కుమార్, బుర్రి చైతన్య, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు మండలంలో..

మునుగోడు: మండలంలోని జక్కలవారిగూడెంలో గురువారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామసభలో చదివే జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, నిరంతరం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొరటికల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ గందరగోళంగా కొనసాగింది. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించగా.. పలువురు గ్రామస్తులు అనర్హులను ఎలా గుర్తిస్తారని అధికారులను నిలదీశారు. దాదాపు అరగంటపాటు సభలో గందరగోళం కొనసాగింది. తిరిగి దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అధికారులు సర్దిచెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శాంతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నరేష్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ విజయభాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

తిప్పర్తిలో..

తిప్పర్తి : మండలంలోని కాశివారిగూడెం, రాజుపేట, యర్రగడ్డలగూడెం, సోమోరిగూడెం, గడ్డి కొండారం, కంకణాలపల్లి, మర్రిగూడెం గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామ సభలు జరిగాయి. ఆయా గ్రామ సభల్లో తిప్పర్తి తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఓ సన్నిరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి: మండలంలోని బొప్పారం, చెర్కుపల్లి, కొత్తపేట, ఇనుపాముల గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జె.హరీష్, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, ఏఓ బి.పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: ప్రజాపాలన గ్రామసభను గురువారం కనగల్‌లో నిర్వహించారు. గ్రామ సభ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ అండాలు, కార్యదర్శి వీరబాబు, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ సునీత కృష్ణయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్‌కె కరీముల్లా, ఏఈఓ నవీన్, కార్యదర్శి ఏమిరెడ్డి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామసభలను పరిశీలించిన ఎస్పీ

కనగల్ : మండలంలోని బచ్చన్నగూడెం, కనగల్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను ఎస్పీ శరత్‌చంద్రపవార్ పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ వెంకటయ్య, ఎస్ఐ విష్ణు తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలో అమ్మనబోలు, శేరుబావిగూడెం, పోతనేనిపల్లి, కాపల్లి, తొండల్‌వాయి, ఔరవాణి, తిరుమలగిరి, ఎనుగులదోరి గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పలువురు మాట్లాడుతూ భూమి ఉన్న వారికి భరోసా పథకం మంజూరైనదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఆర్ఐ తరుణ్, డీటీ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్, పీఆర్ ఏఈ భరత్, ఏఓ గౌతం, ఏఈఓ నర్సింహ పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్ : హౌసింగ్ బోర్డు వార్డు సభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్



కేతేపల్లి: ఇనుపాములలో మాట్లాడుతున్న నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ గుత్త మంజుల

చిట్యాల: పట్టణంలోని 9, 10, 11, 12వ వార్డుల్లో గురువారం ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక శేఖర్, రెముడాల లింగస్వామి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమలయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉరుమడ్ల, చిన్నకాపర్తి, సుంకెనపల్లి, వనిపాకల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలో ప్రజాపాలన గ్రామసభలు గురువారం ఉప్పలంచ, తక్కెళ్ళపహాడ్, వల్లాల, అంబారిపేట, శాలిగౌరారం, రామాంజాపురం గ్రామాల్లో జరిగాయి. తహసీల్దార్ యాదగిరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, ఏఓ సౌమ్యశృతి, ఎంపీఓ పద్మ, ఇరిగేషన్ ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఖుదాబాక్షపల్లి, కొండూరు, కొట్టాల, నామాపురం, అజ్జిలాపురం గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జూటూరు తారకరామన్, ఏఓ హేమలత, ఎంఈఓ బి.శ్రీనివాస్, ఎంపీఓ బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్


తిప్పర్తి : కాశివారిగూడెంలో..


నార్కట్‌పల్లి : తొండల్‌వాయిలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు